ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 60

గురువారం 22 ఆగస్టు 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ఫేవరెట్ నీరజ్

నదీమ్ దూరం... డైమండ్ లీగ్ మీట్ నేడు రాత్రి 12.20 నుంచి జియో సినిమా, స్పోర్ట్స్ 18లో




07




# పారదర్శకంగా.. వేగంగా భూసేకరణ

## ఏరోజుకారోజు...వివరాలు అందించాలి

దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి

ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు

తదితర పనులపై ఆరా

ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు.

హైదరాబాద్,ఆగస్ట్21 : భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ పక్రియ

మిగతా 2 లో

# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

## లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి

## హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ



హైదరాబాద్,ఆగస్ట్21 : బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్

మిగతా 2 లో

# జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

## పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి

## పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి



హైదరాబాద్,ఆగస్ట్21 : జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా

మిగతా 2 లో

# అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చవేతలే

## కేటీఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం

## మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్21 : అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి

మిగతా 2 లో



# జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

## నాకు పసొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు

అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా


మంత్రుల ఫామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్21 : జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 2 లో




# ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

## సత్తాకు ఇది నిదర్శనమని... అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్ 21 : ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మిగతా 2 లో



## ఫార్మా కంపెనీలో భారీ పేలుడు..

# 18 మంది దుర్మరణం

## 20 మందికి పైగా తీవ్ర గాయాలు

## మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

అనకాపల్లి : అది అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా సంస్థ! బుధవారం మధ్యాహ్నం 2.15 గంటల సమయం! మొదటి షిఫ్టు కార్మికులు విధులు ముగించుకుని... రెండో షిఫ్టు సిబ్బంది లోపలికి వెళ్తున్నారు. అంతలోనే... దట్టమైన పొగ అలుముకుంది. ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే... చెవులు దద్దరిల్లేలా భారీ పేలుడు! ఒక్కసారిగా హాహాకారాలు! పేకమేడలా కూలిపోయిన ఫ్యాక్టరీ శ్లాబ్! ఒకరిద్దరితో మొదలైన ప్రాణనష్టం... సమయం పెరిగేకొద్దీ పెరుగుతూనే ఉంది. రాష్ట్ర ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే అతి పెద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, అధికార వర్గాల కథనం ప్రకారం... ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఇంటర్మీడియట్ కెమికల్స్

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
22 ఆగస్టు
2024





# పారదర్శకంగా..వేగంగా భూసేకరణ




**మొదటి పేజీ తరువాయి**

ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరిం చాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి
సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

**మొదటి పేజీ తరువాయి**

కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే.. దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్.. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజ్‌ం ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు జన్వాడలో ఫామ్ హౌస్ కూల్చవద్దంటూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగర శివారుల్లో పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వీటిపై హైడ్రా ఫోకస్ పట్టింది. ఈ ఫామ్ హౌస్‌లు నిబంధనల మేరకు నిర్మించారా? లేక 111 జీవోను ఉల్లంఘించారా? అనే కోణంలో ఓ వైపు హైడ్రా, మరోవైపు ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నారు. ఓ వేళ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మిస్తే... వాటిని కూల్చివేసేందుకు ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్ సారథ్యంలో 'హైడ్రా' తన పని తాను చేసుకొంటూ ముందుకు వెళ్తుందనే ఓ చర్చ సైతం సాగుతుంది.

# ఫార్మా కంపెనీలో భారీ పేలుడు.. 18 మంది దుర్మరణం

**మొదటి పేజీ తరువాయి**

ఉత్పత్తి చేస్తారు. 40 ఎకరాల్లో విస్తరించిన ఈ కర్మాగారంలో మొత్తం 381 మంది ఉద్యోగులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తారు. బుధవారం మధ్యాహ్నం తొలి షిఫ్టు కార్మికులు విధులు ముగించుకుని వెళ్తుండగా... దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కొన్ని నిమిషాల్లోనే భారీ పేలుడు సంభవించింది. దీని తీవ్రతకు శ్లాబ్, గోడ కుప్పకూలిపోయాయి. ఒకదాని వెంట మరొకటిగా జరిగిన ఘటనలతో కార్మికులు కకావికలమయ్యారు. పేలుడు ధాటికి కొందరి శరీరాలు తుత్తునియలయ్యాయి. శ్లాబ్ శిథిలాల కింద కొందరు నలిగిపోయారు. చుట్టూ దట్టమైన పొగ అలుముకోవడంతో... ఎటుపోతున్నామో తెలియకుండా పరుగులు తీస్తూ గోడలకు తగిలి, మెట్లపై నుంచి కొందరు కింద పడిపోయారు. ఈ మూడు కారణాలతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. 'ఎసెన్షియా'లో ఒక్కో షిఫ్టులో 80 మంది కార్మికులు పని చేస్తారు. సరిగ్గా ఏ-షిఫ్టు సిబ్బంది బయటికి వెళ్తూ... బి-షిఫ్టు కార్మికులు లోపలికి వెళ్లేటప్పుడే ఈ ఘోరం జరిగింది. మరో ఐదు నిమిషాలు ఉంటే తొలి షిఫ్టు కార్మికులు మొత్తం బయటికి వచ్చేవాళ్లు. రెండో షిఫ్టు సిబ్బంది వాహనాలు దిగి కర్మాగారం ప్రధాన గేటు దాటి వెళ్తుండగా ఈ పేలుడు జరిగింది. దీంతో బయట ఉన్న కార్మికులు పరుగులు తీశారు. కొందరు ధైర్యం చేసి కర్మాగారంలోకి ప్రవేశించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లు, కర్మాగారం బస్సుల్లో అచ్యుతాపురంలోని వివిధ ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. ఘాటైన వాసనలతో కూడిన దట్టమైన పొగ కర్మాగార భవనం మొత్తం ఆక్రమించడంతో సహాయక చర్యలకు అంతరాయం కలిగింది.

**రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది**

ప్రమాదం మధ్యాహ్నం జరిగినా దట్టమైన పొగలు కమ్ముకోవడం, వాటిని పీల్చినవారు అస్వస్థతకు గురికావడంతో అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తప్ప ఇంకెవరూ లోపలకు వెళ్లలేకపోయారు. రాత్రి చీకటి పడేంత వరకు గాయపడిన వారిని అంబులెన్సుల్లో తరలిస్తూనే ఉన్నారు. ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగిన తర్వాతే సహాయ చర్యలు ఊపందుకున్నాయి. అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపిక సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. సాయంత్రం 5గంటల సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి.

**ఆవిరి మేఘాలతో 'అపాయం..'**

గ్యాస్ లీకైనపుడు అది గాలిలో కలిసిపోతే ఏ ప్రమాదం ఉండదు. అదే గ్యాస్ లీకై తలుపులు మూసిన గదిలోనే ఉంటే... అవి మేఘంగా మారుతుంది. చిన్న 'స్పార్క్'తో భారీ పేలుడు సంభవిస్తుంది. ఎసెన్షియాలో జరిగిన ప్రమాదం కూడా అలాంటిదే. 'మిథైల్ టెరిషరీ బుయటైల్ ఈథర్' గాలిలో కలిసిన వెంటనే దట్టమైన ఆవిరి మేఘాలుగా మారిపోతుంది. భవనం మొత్తం క్లోజ్డ్ గా ఉండటంతో... ఇది పొగలా అలుముకుంది. ఎలక్ట్రికల్ ప్యానళ్ల నుంచి భవనంలో అన్ని మూలలకు విస్త రించింది. మంటలు చెలరేగిన వెంటనే అప్పటికే పైపు ల్లో ఉన్న ఆవిరి మేఘం విచ్ఛిన్నమవడంతో రియా క్టర్ పేలిందని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ అధికారు లు ప్రభుత్వానికి ప్రాథమికంగా నివేదించినట్లు తెలిసింది.

**అసలేం జరిగింది..**

ఎసెన్షియా ఫార్మా కంపెనీలో భారీ ప్రమాదానికి 'వేపర్ క్లౌడ్ ఎక్స్‌ప్లోజన్' కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. థర్డ్‌ఫ్లోర్‌లో ఉన్న రియాక్టర్ నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఒక ట్యాంకర్‌లోకి 'మిథైల్ టెరిషరీ బుయటైల్ ఈథర్' అనే సాల్వెంట్ (ద్రవ రసాయనం) పంపిస్తున్నారు. ఈ క్రమంలో పైపులు లీకై... గ్రౌండ్‌ఫ్లోర్‌లోని విద్యుత్ ప్యానల్స్‌పై రసాయనం పడింది. దీంతో రసాయనం ఆవిరై... దట్టమైన మేఘాలు ఏర్పడ్డాయి. ఆ గది మొత్తం అలుముకున్నాయి. ఆ తర్వాత ఎలక్ట్రికల్ ప్యానల్స్, ఏసీ డక్టుల ద్వారా భవనమంతా రసాయన మేఘాలు వ్యాపించాయి. సాల్వెంట్ పడిన ఎలక్ట్రిక్ ప్యానల్స్ వద్ద నిప్పు రాజుకుంది. క్షణాల్లోనే దట్టమైన పొగలా అలుముకున్న రసాయన ఆవిరి వల్ల భారీ పేలుడు జరిగింది. దీని తీవ్రతకు గ్రౌండ్‌ఫ్లోర్ శ్లాబ్, గోడ కుప్పకూలాయి. మూడో ఫ్లోర్‌లో ఉన్న రియాక్టర్‌కూడా పేలిపోయినట్లు తెలుస్తోంది.

**మృతుల్లో ఏజీఎంలు, ట్రైనీలు**

ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాదంలో మరణించిన వారిలో బుధవారం అర్ధరాత్రి సమయానికి 17 మందిని గుర్తించారు. మృతులు వీరే... నీలాపు రామిరెడ్డి (ఏజీఎం/ అసోసియేట్ డైరెక్టర్), ప్రశాంత్ హంస (సీనియర్ ఎగ్జిక్యూటివ్), మహంతి నారాయణ (టీమ్ లీడర్), కొప్పర్తి గణేశ్ కుమార్ (సీనియర్ ఎగ్జిక్యూటివ్), చల్లపల్లి హారిక (ట్రైనీ ఇంజనీర్), పైడి రాజశేఖర్ (ట్రైనీ ప్రాసెస్ ఇంజనీర్), మరిశెట్టి సతీశ్ (సీనియర్ ఎగ్జిక్యూటివ్), మొండి నాగబాబు (అసిస్టెంట్ మేనేజర్), నాగేశ్వర రామచంద్రరావు (టీమ్ లీడర్), వేగి సన్యాసినాయుడు (హౌస్ కీపింగ్ బాయ్), యల్లబిల్లి చిన్నారావు (పెయింటర్), జవ్వాది పార్థసారథి (ఫిట్టర్), పపూడి మోహన్ దుర్గా ప్రసాద్ (హౌస్ కీపింగ్), బమ్మిడి ఆనందరావు (అసిస్టెంట్ మేనేజర్), మర్ని సురేందర్ (అసిస్టెంట్ మేనేజర్), పూసర్ల వెంకటసాయి (సీనియర్ ఎగ్జిక్యూటివ్), జవ్వాది చిరంజీవి (ఫిట్టర్).

**అనుభవజ్ఞులు లేకనే...**

ఎసెన్షియా కంపెనీలో అనుభవజ్ఞులైన నిపుణులు లేకపోవడమే భారీ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. కర్మాగారంలో జూనియర్లు, ఇటీవల డిగ్రీ పూర్తిచేసిన గ్రాడ్యుయేట్లు పనిచేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. కర్మాగారంలో మూడో ఫ్లోర్‌లోని రియాక్టర్ నుంచి కింద ఫ్లోర్‌లోకి సాల్వెంట్ తరలించే క్రమంలో అది లీకైన విషయాన్ని అనుభవంలేని సాంకేతిక నిపుణులు గుర్తించలేకపోయారని అంచనాకు వచ్చారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

**మొదటి పేజీ తరువాయి**

అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టా÷-గ్గ÷ట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

**మొదటి పేజీ తరువాయి**

వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్‌ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేద్కర్‌కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్ పేయి విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు. గురువారం రోజున బీఆర్ఎస్ నిర్వహించే ధర్నాకు కనీసం వెయ్యి మంది రారంటూ మంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

**మొదటి పేజీ తరువాయి**

అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి; ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్గ÷నాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్‌సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
22 ఆగస్టు
2024




## చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదానం




నకిరేకల్ ఆగస్టు 21 (రోమింగ్ న్యూస్) : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా నకరేకల్ లో చిరంజీవి యువత జిల్లా కార్యదర్శి దుప్పలపెల్లి వెంకన్న ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు సభ్యులు 20 మంది రక్తదానం చేశారు దుప్పల పెల్లి సతీష్ కొండ సతీష్ యువత అభిమానులు బ్లడ్ డొనేట్ చేశారు వారికి పేరుపేరునా అఖిలభారత చిరంజీవి యువత తరపున దు ప్పులపల్లి వెంకన్న కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలిపారు

## భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు గా రత్నపురం శ్రీశైలం



భువనగిరి ,ఆగస్టు21(రోమింగ్ న్యూస్) : భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు గా రత్నపురం శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సన్నాహక సమావేశం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ లో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సెప్టెంబర్ 7న వినాయక చవితి సెప్టెంబర్ 16న నిమజ్జనం ఉంటుందని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అత్యంత వైభవంగా జరగడానికి నా వంతు కృషి చేస్తాను హిందూ ధర్మ రక్షణ కోసం హిందూ సంప్రదాయ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని త్వరలో నూతన పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు సుర్వి శ్రీనివాస్ , పట్నం కపిల్, పూస శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, మెరుగు మధు, ఆకుల మహేందర్, బాల్ శంకర్, నల్లమస్ వెంకటేశ్వర్లు, బండ శ్రీకాంత్, గౌలికర్ కిషన్ జి, రాళ్ల బండి కృష్ణ చారి, పోకల రవీందర్ పాల్గొన్నారు.

## కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన బ్రిలియంట్ విద్యార్థులు .....



భువనగిరి,ఆగస్టు21(రోమింగ్ న్యూస్) : కుంగ్ ఫు, కరాటే పోటీల్లో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ ,సిల్వర్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ నక్క కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నాలుగవ జాతీయ కుంఫు ,కరాటే పోటీలలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారని అన్నారు. శారీరకంగా శరీర దారుఢ్యం పెంచుకోవడంతో మానసిక ప్రశాంతతకు ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. జీవన విధానంలో శారీరక శ్రమతో కూడిన క్రీడలను ఎంచుకొని ముందుకెళ్లాలన్నారు. చదువుతోపాటు బహుముఖ కార్యక్రమాలలో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాధవి, రాణి, అశోక్ ,ముంతాజ్ బేగం, మాధవి ,రాజు , హమీద్ పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో నీటి సంరక్షణ పనులు నిర్వహిస్తాం : జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే



భువనగిరి ,ఆగస్టు21(రోమింగ్ న్యూస్) : జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో నీటి సంరక్షణ పనులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. జలశక్తి అభియాన్ కేంద్ర నోడల్ ఆఫీసర్, కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ సౌరబ్ సింగ్, జలశక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్, కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ ఉపేంద్ర ధోండే బృందం ఈనెల 21 నుండి 23 తేదీ వరకు 3 రోజుల పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ సందర్శించిగా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులు, పురోగతిని క్షేత్రస్థాయిలో బృందం పరిశీలించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పనులు, అటవీ, వ్యవసాయం, భూగర్భ జలాలు, ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవ అధికారి సుభాషిణి, జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టరు జ్యోతికుమార్, మిషన్ భగీరథ ఈ.ఈ. కరుణాకర్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులురెడ్డి, జిల్లా నీటిపారుదల అధికారి నర్సింహ్మా, నీటిపారుదల శాఖ డి.ఇ. ఖుర్షీద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సురేశ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయ్, వ్యవసాయ శాఖ ఎ.డి.నీలిమ పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీ అమలు చేశాం

### అందని వారు అధికారులను సంప్రదించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం,ఆగస్ట్ 21 : రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే పక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి' అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## మూడు విడతల్లో రాష్ట్రంలో 40 శాతం రుణమాఫీ

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపాటు

### రైతు ఆందోళన పట్టించుకోవాలన్న సత్యవతి

మహబూబాబాద్,ఆగస్ట్ 21 : మూడు విడతల్లో రాష్ట్రంలో 40 శాతం మందికే రుణమాఫీ జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. దీనిగురించి అంతా మాఫీ చేశామని ప్రకటనలు చేయడం దారుణమని మండిపడ్డారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్టదని..రేవంత్‌రెడ్డివి పుటకో మాట మాట్లాడుతాడని అన్నారు. రూ. 49వేల కోట్లని చెప్పి.. 17కోట్లతో సరిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం..రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని అధికార కాంగ్రెస్ మంత్రులే అంటుంటే రేవంత్ రెడ్డికి సిగ్గులేదన్నారు. ఆయనకు అన్ని దేవుళ్ల మీద ఒట్లు తప్పు.. ప్రజల సంక్షేమం పట్టదని పేర్కొన్నారు. హరీశ్‌రావు సవాల్ భయంతోనే రుణమాఫీ మొదలు పెట్టారన్నారు. ఖమ్మం సభలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందనడం రేవంత్ రెడ్డి తెలివి తక్కువతనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు అండగా ఉంటామన్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉందని, కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ద్రోహం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీలో అనేక లోపాల వల్ల వారికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఏ గ్రామంలో చూసినా రుణమాఫీ కాని రైతులే ఎక్కువ ఉన్నారని, వారు ప్రతి రోజూ బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగినా సమస్యలను మాత్రం ప్రభుత్వం పరిష్కరించడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు మాత్రం రైతు రుణ మాఫీ అవుతుందని, రాష్ట్రంలో ఉన్న నిరుపేద రైతులకు మాత్రం ప్రభుత్వం మాఫీ చేయలేదన్నారు. రైతులకు రేషన్, ఆధార్ కార్డు సరిలేదని, ఒకే కుటుంబం అని అనేక రకాలు తప్పులను చూపి రుణాలను మాఫీ చేయలేదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను, మేధావులను ఇబ్బంది పెట్టే భాష వాడడం సరి కాదని, వెంటనే తన భాషను మార్చుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో ఒక స్వర్ణయుగంగా కొనసాగిందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు.

# ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

### ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు

### ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ

### నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ

హైదరాబాద్,ఆగస్ట్ 21 : ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట్ 22న ఈడీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ ఆందోళన చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ఆదానీకి పనికొచ్చే విధంగా మార్పు చేశారని విమర్శించారు. ఎన్డీటీవీ, అంబుజా సిమెంట్, జీవీకే గ్రూప్స్‌పై ఈడి దాడి చేస్తే.. అన్ని కంపెనీలు ఆదాని పరమయ్యాయన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్‌పై ఆదానిపై కామెంట్ చేస్తే సీబీఐ రైడ్ చేసిందన్నారు. ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీ షేర్లు పెడుతున్నాయని... ఎవరి ప్రోద్బలంతో ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీషేర్లు పెడుతున్నదో ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విదేశీ పర్యటనలో కూడా ఆదానిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆదాని, అంబానీలతో వ్యాపారాలకు మోడీ అండదండలు ఇస్తున్నారని...మాట వినని కార్పొరేట్ సంస్థలను ఈడి, ఐటీలతో రైడ్స్ చేయిస్తూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన జీవీకే గ్రూప్స్, కృష్ణపట్నం పోర్ట్ వాళ్ళని బెదిరించారన్నారు. మోడీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈడీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. దేశంలోనే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల్లో ఆదాని గ్రూప్స్‌కే కంపెనీ అనుమతులు ఇవ్వాలని మోడీ ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని గ్రూప్స్ ద్వారా బయట దేశాలకు తరలిస్తున్నారన్నారు. మనీలాండరింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మోడీ, ఆదాని, సెబీ చైర్ పర్సన్ ముగ్గురు కలిపి దేశ సంపదను దోచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కోసం మోడీ, సెబీ చైర్ పర్సన్ పని చేస్తున్నారని.. దీని పరిష్కారం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని.. అప్పుడే ఇందులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు చేశారు. త 10 ఏళ్లుగా మోడీ రాజ్యాంగమైన సంస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ప్రాణమిత్రులకు మొత్తం దేశాన్ని కట్టబెట్టారన్నారు. ఆదానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆదాని వ్యాపార అభివృద్ధికి మోడీనే కారణమని... మోడీ అవినీతిపై ఎక్కడ మాట్లాడనివ్వరన్నారు. పార్లమెంట్‌లో మైకులు కట్ చేస్తున్నారని అన్నారు. మోడీ అవినీతిపై నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్టాల్లో మీడియా సమావేశాలు పెట్టామన్నారు. ప్రభుత్వ సంస్థలను అదానీ సంస్థల అభివృద్ధి కోసం వాడుకుంటున్నారని మధుయాష్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశంలో జనగణనకు రంగం సిద్ధం

### వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 21 : దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు పక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడించడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

## శ్రీరాంసాగర్‌కు భారీగా వరదనీరు

నిజామాబాద్,ఆగస్ట్ 21 : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంటున్నాయి. తాజాగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌లోకి 10,591 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కాకతీయ కాలువ ద్వారా 2,465 క్యూసెక్కుల నీటిని కిందకు విడుద చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం1082 అడుగులు ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సమార్థ్యం 80.5 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 50.70 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
22 ఆగస్టు
2024





# కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళన

## ఆస్పత్రిలో విధ్వంసంపై నిర్లక్ష్యం

## ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం




కోల్‌కతా,ఆగస్ట్ 21 : కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ కొనసాగుతోంది. ఆర్జీకర్ ఆస్పత్రి పై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఘటనలో ఇద్దరు ఏసీపీలు, ఎస్‌ఐలు సస్పెండ్ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వేటు పడింది. ఆస్పత్రిపై విధ్వంసం సృష్టించిన 40 మంది దుండగులు అరెస్టు అయ్యారు. కోల్‌కతా మెడికో హత్యాచార ఘటనకు సంబంధించి డాక్టర్ల ఆందోళన కొనసాగుతోంది. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన కొంతమందిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచాలనం సృష్టించింది. ఈ కేసులో ఇప్పటికే కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే తాజాగా ఆర్జీకర్ ఆస్పత్రిపై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఆందోళన కారులు 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లలో పాల్గొన్న మరికొంది కోసం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ విధ్వంస ఘటనను పోలీసులు నిలువరించలేకపోవడంతో ఇద్దరు ఏసీపీలు, ఎస్‌ఐలు సస్పెండ్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. ఆస్పత్రుల్లో వైద్యుల భద్రత కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో తీవ్ర సంచలనం సృష్టించిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసును సుమోటోగా స్వీకరిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. టాస్క్‌ఫోర్స్‌లో హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి చోటు కల్పించింది. పని ప్రదేశాల్లో వైద్యులపై లైంగిక పరమైన హింసను నివారించేందుకు.. వైద్యులు, నర్సులకు భద్రత, గౌరవప్రదమైన పరిస్థితులు కల్పించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఎన్‌టీఎఫ్‌కు నిర్దేశరచింది. ఈ మే-రకు టాస్క్‌ఫోర్స్, తన మధ్యంతర నివేదికను మూడు వారాల్లోగా.. పూర్తిస్థాయి నివేదికను రెండు నెలల్లోగా సమర్పించాలని ఆదేశించింది. టాస్క్‌ఫోర్స్‌కు కేంద్ర క్యాబినెట్, హోంశాఖ, ఆరోగ్యశాఖ కార్యదర్శులు.. జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రెసిడెంట్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారని ధర్మానం పేర్కొంది. వైద్యులపై భౌతికదాడులు, లైంగిక హింసకు సంబంధించి వైద్యసంస్థలు తమకు తాము ఎలాంటి నిబంధనలను రూపొందించుకోకపోవడం తీవ్ర ఆందోళనకరం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. వైద్యుల భద్రత కోసం చట్టాలు ఉన్నాయని.. అయితే అవి వ్యవస్థాగత సమస్య (సిస్టమెటిక్ ఇష్యూస్)లను పరిష్కరించలేవు అని వ్యాఖ్యానించింది. పనిచేసే చోట వైద్యులకు భద్రతాలేమిపై సుప్రీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందదుకు మరో అత్యాచారమో.. హత్యో జరిగేదాకా ఎదురుచూడకూడదు అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆర్జీకర్ ఆస్పత్రిలో హత్యాచారం, హత్యకు గురైన జూనియర్ వైద్యురాలి పేర్లు, ఫొటోలు, వీడియోలను తక్షణమే సామాజిక మాధ్యమాల్లోంచి తొలగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్న వైద్యులు.. ఆందోళనలను విరమించి, ఎప్పటిలాగే వైద్యసేవలు కొనసాగించాలని అప్పీలు చేసింది. వైద్యుల సమ్మెతో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొంది. 'వైద్యుల భద్రతపై భరోసా కల్పించేందుకు మేం ఉన్నాం.. ప్లీజ్ మమ్మల్ని నమ్మండి' అని వైద్యులను ఉద్దేశించి పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఢిల్లీలోని ఆర్ఎంల్ ఆస్పత్రి వైద్యులు తమ సమ్మెకు ముగింపు పలికారు. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార కేసును సుమోటోగా స్వీకరించడాన్ని రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ స్వాగతించింది. మరోవైపు.. ఆర్జీ కర్ ఆస్పత్రిలో ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపేందుకు స్వామి వివేకానంద స్టేట్ పోలీస్ అకాడమీ ఐజీ డాక్టర్ ప్రణవ్ కుమార్ సారత్యంలో నాలుగు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) బెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# వృద్ధులు సరదాగా గడపాలి

## జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ. సుచరిత



జనగామ, ఆగస్టు 21: (రోమింగ్ న్యూస్) ఎల్లప్పుడూ తమ కష్టాలను గుర్తు చేసుకుంటూ బాధతో జీవితాన్ని గడపొద్దు అని తోటి వారితో సరదాగా ఉండదానికి ప్రయత్నం చేయాలనిజనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ. సుచరిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం బుధవారం జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవ (సెప్టెంబర్ 1) కార్యక్రమాలలో భాగంగా బుధవారం జనగామ లోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. రుద్రమదేవి మహిళా మేక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమం లో జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత వృద్ధులను కలిసి పరామర్శిస్తూ కొద్దిసేపు వారితో గడిపారు . ఈ సందర్భంగా జడ్జ్ సుచరిత గారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఒకరికొకరు కలిసి ఉండాలని, మీకు వచ్చిన విద్యని ఒకరికొకరు నేర్చుకోవాలని ఎప్పుడూ మీరెదురుకున్న కష్టాలని గుర్తు చేసుకోకుండా అందరితో స్నేహాభావంగా ఉండాలని సూచించారు. జీవితం పై విరక్తిని పెంచుకోవద్దని సూచించారు.తోటి వృద్ధులతో సరధాగ ఉండాలని చెప్పారు. వృద్ధులతో మాట్లాడి వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితిగతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ ను నిర్వహిస్తున్న ప్రెసిడెంట్ లక్ష్మణ్ కు వృద్ధులు అనాథ పిల్లల తో వారానికి ఒకసారైనా మమేకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ టి. లక్ష్మణ్ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు రాగల్ల శ్రీహరి మరియు ఎట్టబోయిన జోష్న, దేవేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాలో భారతీయ డాక్టర్ వికృతచేష్టలు

## చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు రికార్డ్

## అరాచకాలు వెలుగులోకి రావడంతో అరెస్ట్

వాషింగ్టన్,ఆగస్ట్21 : అమెరికాలో ఓ భారతీయ వైద్యుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు. గత కొన్నేళ్లుగా చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు, వీడియోలను రహస్యంగా రికార్డ్ చేశాడు. ఎట్టకేలకు భార్య ఫిర్యాదుతో అతడి అరాచకాలు వెలుగులోకి రావడంతో ఇటీవల ఆక్లాండ్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ 2011లో వర్క్ వీసాపై అమెరికా వెళ్లాడు. తొలుత కొన్నేళ్ల పాటు అలబామాలో నివాసమున్న అతడు 2018లో మిషిగాన్‌కు మకాం మార్చాడు. ఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని పలు ఆసుపత్రుల్లో ఫిజీషియన్‌గా పని చేస్తున్నాడు. అయితే, గత కొన్నేళ్లుగా అతడు లైంగిక దారుణాలకు పాల్పడ్డాడు. తాను పనిచేసే చోట ఆసుపత్రి గదులు, బాత్రూమ్‌లు, చేజింగ్ ఏరియా వంటి ప్రదేశాల్లో రహస్యంగా కెమెరాలు పెట్టి అనేక మంది మహిళలు, చిన్నారుల నగ్న వీడియోలను రికార్డ్ చేశాడు. మహిళలు స్పృహలో లేనప్పుడు వారిపై అభ్యంతరకంగా ప్రవర్తించి ఆ దృశ్యాలను రికార్డ్ చేసేవాడు. ఆసుపత్రుల్లో పేషెంట్లను కూడా లైంగిక వేధించేవాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అతడి భార్యకు ఈ విషయం తెలియడంతో ఆ వీడియోలను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆగస్టు 8న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం అతడి ఇంటిని సోదా చేయగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి నివాసంలో ఓ కంప్యూటర్, ఫోన్లు, 15 ఎక్స్‌టర్నల్ స్టోరేజీ డివైజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అందులో వేలాదిగా వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. ఒక సింగిల్ హార్డ్ డ్రైవ్‌లో 13వేల వీడియోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్లౌడ్ స్టోరేజ్‌లోనూ ఈ దృశ్యాలను అప్‌లోడ్ చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అతడిపై నేరాభియోగాలు మోపి జైలుకు పంపించారు. అతడి బాధితుల సంఖ్య చాలా ఎక్కువ ఉందని, దీనిపై పూర్తిగా దర్యాప్తు చేసేందుకు కొన్ని నెలలు పట్టొచ్చని అధికారులు చెబుతున్నారు.

# కాశ్మీర్ ఎన్నికలపై బిజెపి దృష్టి

## కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 21 : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014-20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

# వివేకా హత్య కేసులో కీలక మలుపు

## గజ్జల ఉదయ్ కుమార్‌కు షరతులతో బెయిల్

హైదరాబాద్,ఆగస్ట్ 21 : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఎ6 నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలిని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి.. సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టును వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు ం-6 ఉదయ్ కుమార్ రెడ్డికి, ం-7 భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే.. న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరించిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు విచారణలో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు.. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి.. ఆయన, తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది.

# ఒక్క రాత్రిలోనే కలలన్నీ కల్లలయ్యాయి

### తమ కూతరు డాక్టర్ కావాలన్న ఆశలు అడియాశలు

### హత్యాచార డాక్టర్ తల్లిదండ్రుల ఆవేదన

కోల్‌కతా,ఆగస్ట్ 21 : కోల్‌కతాకు చెందిన వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనతో యావత్ దేశం మరోసారి ఉలిక్కిపడింది. అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చంపినట్లు వెలుగులోకి వస్తుండటం ప్రతి ఒక్కర్నీ కలచివేస్తోంది. ఈ క్రమంలో బాధితురాలి తల్లిదండ్రుల వేదన కన్నీటిని తెప్పిస్తోంది. ఓ వార్తాసంస్థతో బాధితురాలి తండ్రి మాట్లాడుతూ.. తమది నిరుపేద కుటుంబమని, అయినప్పటికీ డాక్టర్ అయ్యేందుకు తమ కూతురు ఎంతో శ్రమించిందన్నారు. చదువే లోకంగా బతికిందని.. కానీ, చివరకు ఒక్క రాత్రిలోనే కలలన్నీ చెదిరిపోయాయని వాపోవడం హృదయాలను కదిలిస్తోంది.డాక్టర్ అయ్యేందుకు ఆమె ఎంతో కష్టపడింది. చదువే లోకంగా బతికింది. చివరకు ఆమె అనుకున్నది సాధించడంతో ఎంతో సంతోషించాం. వైద్యవృత్తితో ఎంతోమందికి సహాయం చేయవచ్చని తమతో చెప్పింది. కానీ, ఇప్పుడేం జరిగిందో చూడండి. కలలన్నీ ఒక్క రాత్రిలోనే చెదిరిపోయాయి. విధుల నిర్వహణ కోసం ఆమెను పంపిస్తే.. ఆస్పత్రి మాత్రం తమకు విగతజీవిగా అప్పగించింది. మా పని ముగిసిపోయింది. మా అమ్మాయి ఇక తిరిగి రాదు. ఆమె స్వరాన్ని, చిరునవ్వునూ నేనెప్పటికీ వినలేను. మేం ఇప్పుడు చేయగలిగేది ఆమెకు న్యాయం జరిగేలా చూడటమే అని ఓ అంతర్జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైద్య విద్యార్థిని తండ్రి వాపోయారు. మరోవైపు హత్యాచార ఘటనలో నిందితుడైన సంజయ్ రాయ్ వ్యక్తిగత జీవితంలోనూ క్రూరంగా ప్రవర్తించేవాడని తెలుస్తోంది. అతడికి, భార్యకు మధ్య సత్సంబంధాలు లేవని వెల్లడైంది. గర్భందాల్చిన తన కూతురిపై కొంత కాలం క్రితం అతడు చేయి చేసుకున్నాడని, దాంతో ఆమెకు గర్భస్రావమైనట్లు సంజయ్ రాయ్ అత్త వెల్లడించారు. సంజయ్ మంచివాడు కాదని, అతణ్ని ఉరితీసినా ఫర్వాలేదని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# ఇన్‌ఫార్మర్ నెపందో మహిళా మావోయిస్ట్ హత్య

## దారుణంగా చంపి రోడ్డున పడేసిన మావోలు

భద్రాచలం,ఆగస్ట్ 21 : పోలీసు ఇన్‌ఫార్మర్నెపంతో ఓ మహిళా మావోయిస్టును మావోయిస్టులు దారుణంగగా హతమార్చారు. ఆమె మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నాపురం సమీపంలో బుధవారం ఉదయం వదిలి వెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని బాలాజీ నగర్ కు చెందిన బంటి రాధ అలియాస్ నీల్సో(34) కొన్నేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరి చురుకుగా పనిచేస్తుండడంతో పార్టీ ఆమెకు పలు కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో ఇన్‌ఫార్మర్‌గా మారి తమ సమాచారం పోలీసులకు చేరవేస్తుందనే నెపంతో ఆమెను మావోయిస్టులు హతమార్చారు. మృతదేహాన్ని తీసుకొచ్చి చెన్నాపురం సమీపంలో వదిలి వెళ్లారు. అయితే నీల్సో మృతదేహం వద్ద ఆంధ్రా-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణెళిశ్ పేరుతో లేఖ వదిలి వెళ్లారు. విప్లవ ద్రోహి నీల్సో అని, అందుకే ఆమెను హతమార్చినట్లు లేఖలో పేర్కొన్నారు. కాగా.. విషయం తెలుసుకున్న చర్ల సీఐ రాజువర్మ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కు పంచనామా నిమిత్తం తరలించారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

## మంత్రి దామోదరను కలిసి విన్నవించిన మందకృష్ణ

హైదరాబాద్,ఆగస్ట్ 21 : ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో త్వరితగతిన అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కోరారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహతో మందకృష్ణ మాదిగ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యూల్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో త్వరితగతిన అమలయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని శాసనసభ్యులు, దళిత మేధావులు, సామాజికవేత్తలు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు, సామాజికవేత్తలు చేసిన విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్ కుమార్ ముంజగళ్ళ, బాపిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ, గోవింద్ నరేష్‌లు పాల్గొన్నారు.

# మహిళల సామాజిక భద్రతకు కృషి

### డ్రగ్స్ వల్లనే మహిళలపై అఘాయిత్యాలు.. మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్ 21 : మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బ్జడెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. 'అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం' అని అన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
22 ఆగస్టు
2024





# భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం

## పర్యాటకంగా నేలకొండపల్లి అభివృద్ధి: మంత్రి

ఖమ్మం,ఆగస్ట్ 21 : నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నలు

## జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై పిటిషన్

హైదరాబాద్,ఆగస్ట్ 21 : జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధుల గురించి చెప్పాలని ఏఏజీకి ఉన్నత న్యాయస్థానం సూచించింది. ఈక్రమంలో హైడ్రా స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ అని ఏఏజీ పేర్కొన్నారు. మరోవైప ు హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ప్రశ్నించింది. స్థల యజమానులు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని తెలిపింది. స్థానిక సంస్థల అనుమతితో నిర్మాణాలు జరుగుతాయని పేర్కొంది. 15-20 ఏళ్ల తర్వాత హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణమంటూ కూల్చివేయడ మేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. మరోవైపు చెరువుల పరిరక్షణ కోసమే హైడ్రా ఏర్పాటైందని ఏఏజీ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని చెప్పారు. జన్వాడలో ఉన్న ఫాంహౌస్ జీవో 111లోకి వస్తుందని పేర్కొన్నారు. జీవో 111 పరిధిలోని భూములు, ఫాంహౌజ్‌లు నీటిపారుదల శాఖ చూస్తోందని వివరించారు. వీటిని కూల్చివేసే హక్కు హైడ్రాకు లేదని ఏఏజీ తెలిపారు. కూల్చివేతల గురించి చర్చించాల్సి ఉందని హైకోర్టు తెలిపింది. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. యజమాని ప్రదీప్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, శంకర్‌పల్లి తహసీల్దార్, చీఫ్ ఇంజినీర్‌ను చేర్చారు. ఉస్మాన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో తన ఫాంహౌస్, పొలం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 14న నా ఫాంహౌస్‌ను నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఫాంహౌస్ లేదని ఆధారాలు చూపించాను. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మాణం ఉందని అధికారులు వాదించారు. 2019లో ఫాంహౌస్‌ను కొనుగోలు చేశాను. రాజకీయ కారణాలతో నా ఆస్తికి నష్టం చేయాలని చూస్తున్నారు అని ప్రదీప్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.

# వ్యాయామం చేస్తుండగా గుండెపోటు

## ఏఎస్‌ఐ దత్తాద్రి హఠాన్మరణం

నిజామాబాద్,ఆగస్ట్ 21 : నిజామాబాద్‌లో ఏఎస్‌ఐ గుండెపోటుతో మృతిచెందారు. ఒకటో పట్టణ ఠాణాలో ఏఎస్‌గా పనిచేస్తున్న దత్తాద్రి (56) బుధవారం ఉదయం ఇంట్లో వ్యాయామం చేస్తుండగా కుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దత్తాద్రి గత రెండేళ్లుగా నిజామాబాద్ ఒకటో పట్టణ ఠాణాలో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్మూర్‌కు చెందిన ఆయన.. గత 20 ఏళ్లుగా నిజామాబాద్‌లోని గాయత్రి నగర్‌లో నివాసముంటున్నారు.

# ట్రైనీ డాక్టర్ హత్యాచరం కేసు

## వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

## అన్‌క్లెయిమ్‌డు శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు

కోల్‌కతా,ఆగస్ట్21 : కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. హత్యాచార ఘటన నేపథ్యంలో ఆయన ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యురాలి ఘటనలో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడటమే కాకుండా.. బయోమెడికల్ వ్యర్థాలు, వైద్య సమగ్రిని కూడా ఇతర దేశాలకు రవాణా చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ తాజాగా ఆరోపించారు. సందీప్ ఘోష్ క్లెయిమ్ చేయని మృతదేహాలను విక్రయించడం సహా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అక్తర్ అలీ గతేడాది వరకూ ఆర్‌జీ కార్ కళాశాలలోనే పనిచేసి ప్రస్తుతం ముర్షిదాబాద్ డిప్యూటీ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. అయితే, సందీప్ ఆగడాలపై ఉన్నతాధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆయన తాజాగా వెల్లడించారు. ఆసుపత్రిలో వినియోగించిన సిరంజ్‌లు, సెలైన్ బాటిల్స్, రబ్బర్ గ్లౌజులు వంటి బయోమెడికల్ వ్యర్థాలు ప్రతీ రెండ్రోజులకు 500 కిలోల వరకూ పోగెయ్యేవని తెలిపారు. వాటిని ఇద్దరు బంగ్లాదేశీవాసుల సాయంతో బంగ్లాదేశ్‌కు రవాణా చేసి రీసైక్లింగ్ చేయించేవాడని పేర్కొన్నారు. సందీప్ చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి రాష్ట్ర విజిలెన్స్, ఏసీబీ, హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌కు తాను గతంలోనే ఫిర్యాదు చేసినట్లు అక్తర్ అలీ తెలిపారు. దీంతో మాజీ ప్రిన్సిపల్‌పై విచారణకు కమిటీని ఏర్పాటు చేశారని, అందులో తాను కూడా సభ్యుడినని చెప్పారు. ఈ విచారణలో సందీప్ దోషిగా తేలినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సందీప్ ఘోష్‌పై రాష్ట్ర ఆరోగ్యశాఖకు విచారణ నివేదికను సమర్పించినట్లు చెప్పారు. అయితే, అదే రోజు తనపై బదిలీ వేటు వేశారని అలీ పేర్కొన్నారు. 'నేను సందీప్‌పై విచారణ నివేదిక సమర్పించాను. ఇక అదే రోజు నన్ను ఆర్‌జీ కార్ ఆసుపత్రి నుంచి బదిలీ చేశారు. ఈ కమిటీలోని మిగిలిన ఇద్దరు సభ్యులను కూడా బదిలీ చేశారు. అతని నుంచి విద్యార్థులను రక్షించేందుకు నేను చేయగలిగినదంతా చేశాను. అయితే, ఆ ప్రయత్నంలో విఫలమయ్యానని అలీ వివరించారు.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు!

విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నామని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్‌ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేదుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైతే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్‌ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు.

రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్‌ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# వరద నీటిలో స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు రికార్డు

## తుంగభద్రలో 40 టి.ఎం.సి.ల వరద నీటిని కాపాడుకోగలిగాం

## రాయలసీమ రైతాంగం తరపున కన్నయ్య నాయుడికి కృతజ్ఞతలు

## రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

అమరావతి,ఆగస్ట్ 21 : వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుండగా తుంగభద్ర 19 వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేయడం అనేది భారత దేశ చరిత్రలోనే ఒక అపూర్వమైన ఘట్టమని, అటువంటి రికార్డును సృష్టించిన ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు చేయడం వల్ల సుమారు 40 టి.ఎం.సి.ల నీరు వృధా కాకుండా కాపాడుకోవడం జరిగిందన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సర్వేపల్లి నియోజక వర్గం శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుతో కలసి మంత్రి పాత్రికేయులతో మాట్లడారు. తుంగభద్ర రిజర్వాయ-రు 19 వ గేటు తీవ్రమైన వరదనీటికి కొట్టుకు పోవడంతో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారన్నారు. అటు వంటి క్లిష్టపరిస్థితులో సంక్షోభాలను అధిగమించడంలో మంచి అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు సాగునీటి రంగంలో దాదాపు 50 సంవత్సరాల అనుభవం ఉన్న శ్రీ కన్నయ్య నాయుడు సహాకారంతో స్టాప్ లాగ్ గేటును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఫలితంగా నేడు సుమారు 77 టి.ఎం.సి.ల నీరు ఆ రిజర్వాయరులో నిల్వ ఉండటం వల్ల రాయలసీమ ప్రాంతంలోని ఎల్.ఎల్.సి., హెచ్.ఎల్.సి., కె.సి. కెనాల్ కు సమృద్ధిగా త్రాగునీరు, సాగు నీరు అందించగలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. తుంగభద్ర గేటు కొట్టుకుపోయిందని తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అర్థరాత్రి సైతం నాతో, అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జలవనరుల శాఖ కార్యదర్శితో కాన్ఫరెన్సు నిర్వహించి అప్రమత్తం చేయడం వల్లే ఈ సంక్షోభం నుండి గ్టటెక్కగలిగామన్నారు. లేకుంటే తుంగభద్ర జలాశయం ద్వారా త్రాగు, సాగు నీరు పొందే అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతో పాటు తెలంగాణాకు చెందిన ప్రజలు, రైతులు ఎన్నోసమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడేదన్నారు. రాష్ట్ర రైతాంగం ప్రత్యేకించి రాయలసీమ రైతాంగం తరపున కన్నయ్య నాయుడికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడు మాట్లాడుతూ గత 52 ఏళ్లుగా సాగునీటి రంగంలో పనిచేస్తూ దక్షణాది రాష్ట్రాల్లో ఇలాంటి గేట్లు ఎన్నో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుంగభద్ర డ్యామ్ ను 1954 లో కమిషనింగ్ చేయడం జరిగిందని, దాని కాలపరిమితి 45 ఏళ్లుకాగా, ఇప్పటి వరకూ దాదాపు 70 ఏళ్ల పాటు పనిచేయడం జరిగిందన్నారు. 1970 లోపు ఏర్పాటు చేయబడిన తుంగభద్ర, ప్రకాశం, నాగార్జున సాగర్ డ్యామ్లకు స్టాప్ లాగ్స్ లేవన్నారు. 2002 లో ప్రకాశం బ్యారేజ్ గేట్లు మార్చడం జరిగిందన్నారు. తీవ్రమైన వరదనీటిలో రిస్కుతీసుకుని తుంగభద్ర రిజర్వాయరు గేటు మార్చడం అనే పనిని చాలెంజ్ గా నిర్వహించడం జరిగిందన్నారు. 50 మంది సాయంతో ఐదు రోజుల్లో గేటు డిజైన్ చేసి ఏర్పాటు చేయడం అనేది ఒక రికార్డు అన్నారు. ఇప్పుడు 26 లక్షల ఎకరాలకు నీరు లభించినట్లు అయ్యిందన్నారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ

## కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్ 21 : జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయ పడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేత లోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు.

# భర్త వీర్య సేకరణకు అనుమతి

## కేరళలో అరుదైన తీర్పునిచ్చిన కోర్టు

తిరువనంతపురం,ఆగస్ట్ 21 : భర్త వీర్యాన్ని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరుచుకోవచ్చని కేరళ హైకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా సంచలన తీర్పునిచ్చింది. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్త విషయంలో ఓ భార్య అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కేరళలో కొన్ని రోజుల క్రితం భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. భర్త ఆరోగ్యంపట్ల కలత చెందిన భార్య.. సంతానానికీ నోచుకోలేదని బాధపడేది. ఈ క్రమంలో భర్త ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. భర్త ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన భర్త నుంచి సంతానాన్ని పొందేందుకు ఆయన వీర్య కణాలు భద్రపరచాలని ఆమె నిర్ణయించుకుంది. అయితే దానికి న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని తెలియడంతో కోర్టులో పిటిషన్ వేసింది. భార్య పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది. కేసు విచారణ సందర్భంగా భార్య మాట్లాడుతూ.. తన భర్త పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం ఆయన స్పృహలో లేరని అందుకే రాతపూర్వక సమ్మతి తీసుకురాలేదని కోర్టుకి తెలిపింది. తనకు ఇప్పటివరకు సంతానం కలగలేదని.. భవిష్యత్తులోనైనా పొందేందుకు తన భర్త వీర్యాన్ని భద్రపరచడానికి అనుమతించాలని కోర్టును కోరింది. చావుబతుకుల మధ్య ఆయన కొట్టుమిట్టాడుతున్నాడని.. ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారి అతను మరణించే ప్రమాద ముందని.. వెంటనే న్యాయం చేయాలని కోర్టు ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది.

ఆమె పిటిషన్‌పై విచారించిన జస్టిస్ వి.జి.అరుణ్‌తో కూడిన ధర్మాసనం సానుకూల తీర్పు వెలువరించింది. భర్త నుంచి వీర్యం సేకరించి, భద్రపరచడానికి వైద్యులకు అనుమతించింది. అయితే వీర్యం సేకరణ మినహా వేరే ఏదీ చేయవద్దని వైద్యులకు సూచించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగస్టు 2024





# అదుపులోకి రాని బంగారం ధరలు

యధావిధిగా ధరల పెరుగదల

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72వేలు దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 80 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే దానికి భిన్నంగా బంగారం ధర క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా బుధవారం బంగారం ధరలో తగ్గుముఖం కనిపించింది.



దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్ తగ్గింది. దేశరాజధాని ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 66,7400కాగా, 24 క్యారెట్ల గోల్డ్
ధర రూ. 72,790వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. ? ఇక చెన్నైలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,590, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరల విషయానికొస్తే హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు విశాఖపట్నంలోనూను ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ంగారం ధర తగ్గితే.. వెండి ధరలో మాత్రం పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండిపై రూ. 100 వరకు పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీతో పాటు.. కోల్‌కతా, జైపూర్ వంటి నగరాల్లో కిలో
వెండి ధర రూ. 87,100గా ఉంది. ఇక ముంబయి, పుణెలో కూడా కిలో వెండి రూ. 87,100 వద్ద కొనసాగు తోంది. అయితే.. చెన్నైతోపాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖలో కిలో వెండి ధర గరిష్టంగా రూ. 92,100 వద్ద కొనసాగుతోంది.

## 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం

### కదనరంగంలోకి దిగుతున్న బిజెపి గణం

హైదరాబాద్,ఆగస్ట్ 21 : కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై బిజెపి నేతలు దృష్టి సారించారు. కమలం పార్టీలో సంస్థాగత సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంతో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్‌పై ఢిల్లీలో వర్క్ షాప్ జరిగింది. సభ్యత్వ నమోదుపై శిక్షణ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విధివిధానాలు పార్టీ నాయకత్వం ప్రకటించింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. స భ్యత్వ నమోదుకు సంబంధించి తెలంగాణలో 12 మందితో ఓ కమిటీనీ కూడా నియమించారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. తెలంగాణలో సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి సంస్థాగత కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత, అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు రెండో విడత సభ్యత్వ నమోదు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక క్రియాశీల సభ్యత్వం నమోదును అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండే ఛాన్స్ ఉంది. నవంబర్ 1 నుంచి నవంబర్ 10 వరకు ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం రిజిస్టర్ తయారీ చేస్తారు. ఈసారి తెలంగాణలో దాదాపు 50 లక్షల సభ్యత్వం చేయించాలన్న లక్ష్యం దిశగా బీజేపీ ముందుకు వెళ్తోంది. మెంబర్ షిప్ డ్రైవ్ తర్వాత సంస్థాగత ఎన్నికల పక్రియ ప్రారంభం కానుంది. కింది స్థాయి నుంచి పార్టీ అంతర్గత ఎన్నికలు జరగనున్నాయి. బుత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక మొదట జరుగుతుంది. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నిక వరస క్రమంలో నిర్వహిస్తారు. ఆపై రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక డిసెంబర్?లో జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో సగానికిపైగా రాష్టాల్లో్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక పూర్తయితే జాతీయ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ఉన్న రాష్టాల్రకు నేరుగానే అధ్యక్షుల ఎంపిక చేస్తున్న కమల అధినాయకత్వం.. మిగిలిన రాష్టాల్రకు తొందరపడకుండా ఎన్నిక పక్రియ ద్వారానే అధ్యక్షుల ఎంపిక పూర్తే చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి కావడంతో ఆయన ప్లేస్?లో కొత్త అధ్యక్షుడు వస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. పలువురి పేర్లు కూడా రేసులో ముందున్నాయని. మరికొంత మంది పేర్లు కన్ఫర్మ్ అయ్యాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. అవే పేర్లతో సంస్థాగత ఎన్నికల్లోనే కొత్త అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని పార్టీనేతలు అంటున్నారు.

## అభయం ఇస్తూ..ఆశీర్వదించేలా..

### హ్యూస్టన్ హనుమత్ విగ్రహం

హ్యూస్టన్,ఆగస్ట్ 21 :అమెరికాలోని హ్యూస్టన్ నగరం..దివ్య సాకేతంగా మారింది. ఆంజనేయ నామ స్మరణతో మారుమోగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో..హ్యూస్టన్ నగరంలోని దివ్య అష్టలక్ష్మీ ఆలయంలో భవ్యమైన అభయ హనుమాన్ విగ్రహం ఆవిష్కృతమైంది. స్టాట్యూ ఆఫ్ యూనియన్‌గా వ్యవహరిస్తున్న 90 అడుగుల అభయ హనుమాన్ విగ్రహం.. అమెరికాలో మూడో అతిపెద్ద విగ్రహంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడీ విగ్రహం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో కనిపిస్తోంది.
ఈశ్వర చైతన్యం రాముడి రూపంలో పరమాత్మగా ఆవిష్కారమైతే.. ఆ దైవీగుణ సంపన్నతను లోకానికి చాటి చెప్పడానికి హనుమంతుడు అవతరించాడని జీయర్ స్వామి ఉపదేశించారు.. వేద హృదయమై రామాయణం భాసిల్లితే.. ఆ వేద ధర్మాన్ని ప్రతిఫలింపజేయడానికి వేదమూర్తిగా వాయుపుత్రుడు వ్యక్తమయ్యాడు. ఇప్పుడు పవనసుతుడు హ్యూస్టన్ నగరంలో 90 అడుగుల మహా విగ్రహమై భాసిల్లుతున్నాడు. అగ్రరాజ్యం నుంచి సనాతన భారత ఆధ్యాత్మిక వైభవాన్ని లోకానికి చాటుతున్నాడు. సీతారాముల కథను సుందరమయం చేసినవాడు హనుమంతుడు. సీతారాములను కలిపిన సేతువు ఆంజనేయుడు! హ్యూస్టన్ వేదికగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కృతమైన అభయ హనుమాన్ విగ్రహం కూడా.. చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. భక్తి భావన, కార్యసాధన, ఆత్మశోధన, నిరుపమాన స్వామి ఆరాధనలకు సాకార రూపం.. ఆంజనేయుడు! రామ కార్య నిర్వహణలో నిబద్ధతను చాటినవాడు హనుమంతుడు. సీతా శోకాన్ని నివారించి, ఆమెకు ఆనందాన్ని అందించిన ప్రసన్న మూర్తిగా ఆంజనేయుడు వర్ధిల్లాడు. ఇలా ఎందరో జీవితాలకు సుందరత్వాన్ని ఆపాదించిన దివ్య సుందరుడు–హనుమంతుడు. ఇప్పుడా సుందర చైతన్యతత్వం..అభయ హనుమాన్ రూపంలో హ్యూస్టన్ నగరంలో ఆవిష్కృతమైంది. భక్తి తత్పరతకు ప్రతిరూపంగా మారుతి కొలువుదీరాడు. హ్యూస్టన్ అష్టలక్ష్మి ఆలయ వేదికగా..90 అడుగుల ఎత్తులో.. యావత్ లోకానికి హనుమంతుడు అభయహస్తం ఇస్తున్నట్టుగా ఉంది ఆ దివ్య తేజస్సు! సకల గుణ సమన్వయ రూపధారిగా, అఖిల దేవతా శక్తుల ఏకీకృత వజ్రాంగ దేహుడిగా రామాయణంలో హనుమను వాల్మీకి మహర్షి దర్శించాడు. శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి అమృత హస్తాలతో లోకార్పణ కావించిన 90 అడుగుల స్టాట్యూ ఆఫ్ యూనియన్ కూడా.. యావత్ ప్రపంచాన్ని ఏకం చేసే సనాతన చైతన్యంతో.. పంచభూతాల తేజస్సుతో..భారతీయ వసుధైక కుటుంబ భావనకు ప్రతీకగా భాసిల్లుతోంది. పంచ మహా శక్తుల సమన్వయంతో ఆంజనేయుడు పరిఢవిల్లుతున్నాడు. ప్రతికూల సంహార శక్తికి నృసింహతత్వాన్ని.. జ్ఞాన గరిమకు హయగ్రీవ అంశను.. అనంత వేగశక్తికి గరుత్మంతుడిని.. ఆపదుద్ధారక తత్వానికి వరాహమూర్తిని.. శ్రేయో సంధాయకతకు వానర రూపాన్ని.. విరాట్ రూప హనుమ తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. లంక అనే శ్రీనగరిలో శ్రీచక్ర రాజ నిలయగా భాసిల్లే సీతామహాలక్ష్మిని.. తన సాధనా పటిమతో, అనిర్వచనీయ తపోదీక్షతో దర్శించి, తరించాడు. అందుకే హనుమను.. మహాదేవీ అనుగ్రహ
భవ్య రూపుడిగా.. కపిల తంత్రం అభివర్ణించింది. సత్య చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి స్టాట్యూ ఆఫ్ యూనియన్ దోహదం చేస్తుంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి.. సర్వోత్కృష్టమైన ఉపాసనా సంవిధానంతో..హ్యూస్టన్ నగరంలోని అష్టలక్ష్మి ఆలయంలో.. అభయ హనుమాన్ విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి లోకార్పణం గావించారు!

## శ్రీశైలంలో కుండపోత వర్షం

### భారీ వర్షంతో దేవాలయ పరిసరాలు జలమయం

### తీవ్ర ఇబ్బదులు పడ్డ స్థానికులు..భక్తులు

నంద్యాల,ఆగస్ట్ 21 : శ్రీశైలంలో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం దంచికొట్టింది. రాత్రి నుంచి ఉదయం వరకు ఎడతెరుపు లేకుండా భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి శ్రీశైలంలోని కొత్తపేటలో ఉన్న ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో స్థానికులు రాత్రంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నంది సర్కిల్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లోకి కూడా భారీగా వర్షపునీరు చేరింది. ఊహించని రీతిలో భారీ వర్షం పడడంతో స్థానికులే కాకుండా భక్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరంతా బయటకు రాలేక వసతిగృహాలకే పరిమితమయ్యారు. శ్రీశైలంలోని ప్రధాన రహదారులు వర్షపు వరద పొంగిపొర్లుతోంది. మహా శివుడు కొలువైన క్షేత్రం.. కనీవినీ ఎరుగని స్థాయిలో.. శ్రీశైలం చరిత్రలోనే కుండపోత వర్షం పడింది. శ్రీశైలం పుణ్యక్షేత్రం రోడ్లు అన్నీ నదుల్లా మారాయి.. నీళ్ల ప్రవాహానికి బండ్లు కొట్టుకుపోయాయి.. నీటి ఉధృతికి శ్రీశైలం వాసులు, భక్తులు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లల్లోకి నీళ్లు వచ్చాయి.. దుకాణాలు మునిగిపోయాయి.. బ్యాంకులు తడిసిపోయాయి.. శ్రీశైలంలో కుండపోత కాదు.. కుంభవృష్టిగా పడింది వాన. మంగళవారం ( ఆగస్టు 20, 2024 ) రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షానికి కొండ చరియలు వర్షపు నీటికి తడిసి ముద్దయ్యాయి, కొండ చరియలు విరిగి పెద్ద పెద్ద బండరాళ్లు తెలంగాణ,ఆంధ్రని కలిపే రహదారిపై పడ్డాయి. జలాశయం దిగువన రహదారి మార్గంలో రోడ్డుకు అడ్డంగా కొండ చరియలు విరిగిపడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే కొండ చరియలు రాత్రి సమయానికి విరిగి పడడంతో రాత్రి వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని చెప్పాలి. రోడ్డుపై పడ్డ కొండ చరియల బండరాళ్లను త్వరగా తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు. గతంలో కూడా పలుమార్లు వర్షాకాలంలో కొండ చర్యలు విరిగిపడ్డాయి. తరచూ కొండ చర్యలు విరిగి పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణం చేసే సమయానికి కొండ చర్యలు విరిగిపడితే పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు ప్రయాణికులు. అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

### మేం రైతుల పక్షాన రణం చేస్తామన్న కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర భాషపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సీఎం ఏదో ఒక చిల్లర భాష మాట్లాడి అటెన్షన్ డైవర్ట్ చేయడానికి చూస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఒక టాక్టిక్ అలవాటైంది. అది అటెన్షన్, డైవర్షన్ టాక్టిక్. ఏదో చిల్లర భాష, బజారు భాష మాట్లాడాలి. దాని వైపు దృష్టి
మరల్చాలి. దరిద్రం ఏందంటే ఆయనే మాట్లాడే బూతు మాటలు, కేసీఆర్‌ను తిట్టినవి చూపించి పైశాచిక ఆనందం పొందే కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి.. అదో రోగం ఉంది కొన్ని మీడియా సంస్థలకు. ఎందుకంటే వాళ్లకి తెలంగాణ ఇష్టం లేదు.. తెలంగాణ అస్థిత్వం ఇష్టం లేదు అని కేటీఆర్ తెలిపారు.
ఇక కేసీఆర్‌ను తిడితే సంకలు గుద్దుకుంటూ, బాగా తిట్టిండు అని సంబురపడే కొందరు సన్నాసులకు చెబుతున్నాను.. మేం అటెన్షన్ డైవర్ట్ కాము. మేం బరాబర్ రైతులతోనే ఉంటాం. కానీ ఇష్యూస్ డైవర్ట్ చేయడానికి రేవంత్ రెడ్డి ఎంత చిల్లరగా మాట్లాడిన, ఎంత బజారు భాష మాట్లాడిన, తన వికృత స్వరూపాన్ని ఎంత బయట పెట్టుకున్నా.. మేం రైతుల కోసమే రణం చేస్తాం. రైతులతోనే ఉంటాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

-----------------

## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

### రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం

### యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని,
మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.
-

## మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లకు గట్టి షాక్

### రాజకీయ కక్షల కోసం కోర్టులను వేదికగా చేసుకోరాదు

### ఓటుకు నోటు కేసులో ఘాటుగా స్పందించన సుప్రీం

### చంద్రబాబును కేసులో చేర్చాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): రాజకీయ కక్షలు తీర్చుకునేందుకు కోర్టులను వేదికగా చేసుకోవడంపై సుప్రీం ధర్మాసనం ఆగ్రమం వ్యక్తం చేసింది. తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. ఓటుకు నోటు కేసులో వైకాపా నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలయ్యాయని, జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకు నోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు, ఇప్పుడు వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక.. పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.
ఈ పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎన్నోసార్లు విచారణ జరిపి వాయిదా వేస్తూ వచ్చింది. తాజాగా వాటిని కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీ ఊరట ల భించింది.

## వైకాపా హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శ

నెల్లూరు,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): వైకాపా హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పనులు చేయకుండా నిలిపేశారన్నారు. నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి, తెదేపా నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరిగేషన్‌పై మాజీ సీఎం జగన్‌కు చిత్తశుద్ధి, అవగాహన లేదని మండిపడ్డారు. వైకాపా పాలనలో రైతులు నాశనమయ్యారన్నారు. 'సోమశిల ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొస్తాం. దెబ్బతిన్న కాంక్రీట్ పనులు వచ్చే సీజన్‌కు పూర్తి చేసేలా ప్రణాళిక రచిస్తున్నాం. రాళ్లపాడు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం వరదల్లో సోమశిల జలాశయం దెబ్బతిన్నా జగన్ ప్రభుత్వం పటించుకోలేదు. రైతుల ఆందోళనను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకస్మికంగా వచ్చి రైతులతో ప్రజావేదిక నిర్వహించారు. జగన్‌లా పోలీసు బలగాలు లేవు, తెరలు మాటున రాలేదు, ఒక్క చెట్టునూ తొలగించలేదు. సోమశిల వద్ద దెబ్బతిన్న పనులను సీఎం పరిశీలించారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. భవిష్యత్‌పై ప్రణాళిక, అవగాహన లేని నాయకుడు జగన్' అని ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగస్టు 2024







## రోహిత్, ద్రవిడ్‌లకు సియెట్ అవార్డులు



న్యూఢిల్లీ: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ సియెట్ క్రికెట్ అవార్డులను అందుకున్నారు. 'ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్' పురస్కారం రోహిత్‌కు, 'జీవిత సాఫల్య' అవార్డును ద్రవిడ్‌కు ప్రదానం చేశారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 'ఉత్తమ వన్డే క్రికెటర్'గా ఎంపికయ్యాడు. 'వన్డే ఉత్తమ బౌలర్' అవార్డు షమిని, 'ఉత్తమ టెస్ట్ బ్యాటర్' పురస్కారం యశస్వీ జైస్వాల్‌ను వరించాయి. అశ్విన్‌కు 'ఉత్తమ టెస్ట్ బౌలర్' అవార్డు దక్కింది. 'ఉత్తమ క్రీడా పరిపాలకు'డిగా జై షా ఎంపికయ్యాడు. భారత మహిళల జట్టు వైస్‌కెప్టెన్ మంధాన 'ఉత్తమ భారత బ్యాటర్'గా, దీప్తిశర్మ 'ఉత్తమ భారత బౌలర్'గా అవార్డులు స్వీకరించారు. టీ20లలో అత్యధిక మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించినందుకు హర్మన్‌ప్రీత్‌కు, టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన షఫాలీ వర్మకు, కోల్‌కతా నైట్ రైడర్స్ సారథి శ్రేయాస్ 'అత్యుత్తమ కెప్టెన్'గా మెమొంటోలు అందజేశారు.

# ఫేవరెట్ నీరజ్

## నదీమ్ దూరం... డైమండ్ లీగ్ మీట్ నేడు రాత్రి 12.20 నుంచి జియో సినిమా, స్పోర్ట్స్ 18లో




లాసన్నే: పారిస్ ఒలింపిక్స్‌లో రజతం సాధించిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. మరోసారి అలరించడానికి సిద్ధమయ్యాడు. ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ దూరం కావడంతో.. గురువారం రాత్రి జరిగే డైమండ్ లీగ్ (డీఎల్) లాసన్నే మీట్‌లో చోప్రా ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నాడు. 2022లో నీరజ్ డైమండ్ లీగ్ చాంపియన్‌గా నిలిచాడు. కానీ, గతేడాది జాకబ్ వాల్డెజ్ (చెక్) విజేతగా నిలవగా.. చోప్రా రెండోస్థానానికే పరిమితమయ్యాడు. వచ్చేనెల 14న బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో సీజన్ ఫైనల్ డీఎల్ జరగనుంది. దీనికి అర్హత సాధించాలంటే డీఎల్ సిరీసల్లో టాప్-6లో నిలవడం తప్పనిసరి. ప్రస్తుతం చోప్రా ఏడు పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. గత మేలో దోహాలో జరిగిన మీట్‌లో రెండో స్థానంలో నిలిచాడు. ఇక, ఒలింపిక్స్‌లో తొలి ఆరుస్థానాల్లో నిలిచిన ఐదుగురు లాసన్నేలో కూడా పోటీపడుతుండడంతో నీరజ్‌కు గట్టిసవాలే ఎదురుకానుంది. విశ్వక్రీడల్లో 92.97 మీటర్ల రికార్డు త్రోతో అందరినీ అవాక్కయ్యేలా చేసిన నదీమ్ ఒక్కడే ఈ మీట్‌కు గైర్హాజరు కానున్నాడు. మరోవైపు డిఫెండింగ్ చాంప్ వాల్డెజ్ టైటిల్ నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉండగా.. రెండుసార్లు వరల్డ్ చాంపియన్ అండర్సన్ పీటర్స్ (గ్రెనడా) కూడా సత్తా చాటాలనుకొంటున్నాడు.

# వినేశ్.. పంట పండింది!

### ఒక్కసారిగా పెరిగిన బ్రాండ్ వాల్యూ
### క్యూ కడుతున్న కంపెనీలు
### నీరజ్, భాకర్‌కు కూడా భారీ డిమాండ్



న్యూఢిల్లీ: ఒలింపిక్ పతకం సాధించాలన్న రెజ్లర్ వినేశ్ ఫొగట్ కల చెదిరి ఉండొచ్చు. కానీ, ఆమె పాపులారిటీ అమాంతం పెరిగింది. దీంతో ఫొగట్‌ను తమ ఉత్పత్తుల ప్రచారకర్తగా నియమించుకోవడానికి పలు కంపెనీలు క్యూ కడుతున్నాయి. అలాగే పారిసలో పతకాలు సాధించిన మరికొందరు అథ్లెట్ల బ్రాండ్ వ్యాల్యూ కూడా భారీగా పెరిగింది. ప్యాకేజింగ్ ఫుడ్, హెల్త్, న్యూట్రిషన్, జ్యుయెలరీ, బ్యాంకింగ్, ఎడ్యుకేషన్ ఇలా పలు రంగాలకు చెందిన కంపెనీలు అథ్లెట్లతో ఒప్పందాలు చేసుకోవడానికి పోటీపడుతున్నాయి. పారిస్‌కు ముందు ఫొగట్ ఎండార్స్‌మెంట్ ఫీజు రూ. 25 లక్షలు ఉంటే.. ఇప్పుడు రూ. 75 లక్షల నుంచి కోటి రూపాయలకు పెరిగిందని ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పాడు. పతకం నెగ్గకపోయినా.. ఆమె చూపిన ధైర్యం, హుందాతనం అందరి హృదయాలను గెలుచుకొందన్నాడు. విశ్వక్రీడల్లో 50 కిలోల విభాగం ఫైనల్ ముందు 100 గ్రాములు ఎక్కువ బరువు ఉందనే కారణంతో వినేశ్‌పై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. నైకీ, కంట్రీ డిలైట్‌తో ఫొగట్ ఒలింపిక్స్‌కు ముందే అగ్రిమెంట్ చేసుకొంది. ఇక, రజతం సాధించిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, రెండు కాంస్యాలతో చరిత్ర సృష్టించిన షూటర్ మను భాకర్‌కు కూడా భారీ డిమాండ్ నెలకొంది. చోప్రా బ్రాండ్ వాల్యూ 30 నుంచి 40 శాతం దాకా పెరిగి.. సుమారు రూ. 330 కోట్లకు చేరుకొందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. భారత్‌లో క్రికెటర్ల తర్వాత చోప్రాకే ఎక్కువ పాపులారిటీ అనడంలో సందేహం లేదు. నీరజ్ ఎండార్స్‌మెంట్ ఫీజు గతంలో రూ. 3 కోట్లు ఉంటే.. మెగా క్రీడల తర్వాత రూ. 4 నుంచి 4.5 కోట్లకు పెరిగిందట. మరోవైపు యూత్‌లో సూపర్ క్రేజ్ తెచ్చుకొన్న భాకర్‌ను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకొనేందుకు కంపెనీలు పెద్ద మొత్తంలో ఒప్పందాలు చేసుకోవడానికి సిద్ధమయ్యాయి. గతంలో ప్రకటనల కోసం ఏడాదికి రూ. 25 లక్షలు మను తీసుకునేది. అయితే, అదిప్పుడు ఏకంగా ఆరు రెట్లు పెరిగి రూ. 1.5 కోట్లకు చేరిందని టాక్.

# పాక్ 158/4.. బంగ్లాతో తొలి టెస్టు

రావల్పిండి: పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య తొలి టెస్టు పోరు ఆసక్తికరంగా సాగుతున్నది. వర్షం అంతరాయం కారణంగా దాదాపు నాలుగున్నర గంటల పాటు ఆలస్యంగా మొదలైన తొలి టెస్టులో మొదటి రోజు ఆట ముగిసే సరికి పాక్ 4 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది.
%టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లా..పాక్‌కు ఆదిలోనే ముచ్చెమటలు పట్టించింది. పచ్చని పిచ్‌పై బంగ్లా బౌలర్లు చెలరేగడంతో పాక్ 16 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్(2), కెప్టెన్ షాన్ మసూద్(6), బాబర్ ఆజమ్(0) వెంటవెంటనే ఔటయ్యారు.
ఈ తరుణంలో సయిమ్ ఆయూబ్(56), సౌద్ షకీల్(57నాటౌట్) జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు కలిసి బంగ్లా బౌలర్లను సమర్థంగా నిలువరిస్తూ నాలుగో వికెట్‌కు 98 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షకీల్‌తో పాటు రిజ్వాన్(24) క్రీజులో ఉన్నాడు. షరీఫుల్ ఇస్లాం(2/30), హసన్(2/33) రెండేసి వికెట్లు తీశారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# పూజా హెగ్డే.. పొట్టి నిక్కరులో అలా..

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన పూజా హెగ్డే పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. 'ముకుంద'తో తెలుగులో అడుగుపెట్టిన పూజా, దువ్వాడ జగన్నాథం,' అల వైకుంఠపురములో' వంటి సినిమాలతో పెద్ద విజయాలను అందుకుంది. కానీ ఇటీవల కాలంలో ఆమె కెరీర్ లో బిగ్ హిట్స్ ఏమి పడలేదు. ముఖ్యంగా బాలీవుడ్ వైపు అడుగులు వేసినప్పటికీ, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' వంటి చిత్రాలు నిరాశను మిగిల్చాయి. తెలుగు చిత్రసీమలో కూడా రాధే శ్యామ్, ఆచార్య సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో పూజా కెరీర్ కు సడన్ బ్రేక్ పడినట్లయింది. అయితే ఈ విధమైన పరిస్థితులను పూజా హెగ్డే పట్టించుకోకుండా, తన కెరీర్ ని తిరిగి సెట్ చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది.

తాజాగా పూజా హెగ్డే తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫోటో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిన్న నిక్కరులో అలా ఫారెస్ట్ లో ప్రకృతిని ఆస్వాదిస్తూ కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె నార్త్ అమెరికాలో ఉన్నట్లు తెలుస్తోంది. స్టైలిష్ లుక్‌లో పూజా ఇచ్చిన పోజులు అభిమానుల మనసును దోచేశాయి. ఈ ఫోటోలపై నెటిజన్లు పాజిటివ్ గా స్పందిస్తున్నారు.



# అందమైన నిధి

సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావంను చూపించలేక పోయాయి. అయినా కూడా అందాల నిధి కి రామ్ కు జోడీగా ఇస్మార్ట్ శంకర్ లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ అమ్మడు టాలీవుడ్ లో బిజీ హీరోయిన్ గా మారి పోయింది. తెలుగు తో పాటు ఇతర భాషల సినిమాలు మరియు సిరీస్ ల్లో నటించడం ద్వారా ఈ అమ్మడు ప్రేక్షకులను అలరిస్తూ వస్తోంది. ప్రస్తుతం నిధి అగర్వాల్ హరి హర వీరమల్లు సినిమాతో పాటు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ లో కూడా నటిస్తోంది. ఒక వైపు పవన్ కళ్యాణ్ మూవీ లో మరో వైపు ప్రభాస్ మూవీ లో నటిస్తున్న నేపథ్యం లో ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ అవుతున్నారు. ఈ స్థాయిలో స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్న అందాల నిధి అగర్వాల్ మరో వైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందమైన తన ఫోటోలను షేర్ చేస్తూ వార్తల్లో ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ఒక ప్రముఖ కంపెనీ ఆండ్రాయిడ్ మొబైల్ ను ప్రమోట్ చేయడం కోసం, ఆ మొబైల్ యొక్క పిక్చర్ క్వాలిటీ ని చూపిస్తూ ఈ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. హార్ట్ సింబల్ పెట్టి ఫోటో కు ఫోజ్ ఇచ్చిన నిధి అగర్వాల్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గత ఏడాది కొన్ని కారణాల వల్ల ఎక్కువ సినిమాలు చేయలేక పోయిన ఈ అమ్మడు ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల కారణంగా వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ ఆమె సన్నిహితులు ఇంకా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పాగల్ బ్యూటీ హై క్లాస్ అందం.. ఫిదా అవ్వాల్సిందే

సినిమా ఇండస్ట్రీలో అందమైన హీరోయిన్స్ చాలామంది ఉంటారు. అయితే నటిగా మంచి టాలెంట్ తో సినిమాలు చేసేవరు తక్కువమందే ఉంటారు. అందులో నివేతా పేతురాజ్ టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. బారి బడ్జెట్ సినిమాలలో ఆఫర్ వచ్చినా సరే క్యారెక్టర్ లో కంటెంట్ లేకపోతే అమ్మడు అసలు ఒప్పుకోదు. క్యారెక్టర్ నచ్చితేనే సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ఇక అమ్మడికి ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందని చెప్పవచ్చు. ఆమె ఎలాంటి క్యారెక్టర్ చేసినా కూడా అందులో ఏదో ఒక కొత్తదనం ఉంటుంది. విశ్వక్ తో చేసిన పాగల్ సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ అందుకుంది. ఎక్కువగా మీడియం రేంజ్ చిన్న బడ్జెట్ లోనే మంచి కంటెంట్ ఉన్న ప్రాజెక్టులు చేసుకుంటూ వెళుతోంది. సినిమా ఫలితం ఎలా ఉన్నా కూడా ఆమె తన క్యారెక్టర్ తో మాత్రం ఆడియెన్స్ మనసులను గెలుచుకుంటోంది. ఇక నివేతా పేతురాజ్ సోషల్ మీడియాలో అప్పుడప్పుడు గ్లామరస్ లుక్స్ తో స్టన్ అయ్యేలా కనిపిస్తూ ఉంటుంది. తాజాగా ఇన్ స్టాలో షేర్ చేసిన ఫొటో ప్రస్తుతం అభిమానుల మధ్య ట్రెండ్ అవుతోంది. తెల్లటి టీ-షర్ట్, స్టైలిష్ రాయ్-బాన్ గ్లాసెస్ తో కార్ సీట్లో కూల్ లుక్ తో కూర్చొని సెల్ఫీలు దిగేసింది. సింపుల్ అయినా స్టైలిష్ చూపుతో, "%దీవవల శ్రీశీఅస్త్ర. ాబజూ%!?" అనే క్యాజువల్ క్యాప్షన్ తో ఈ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ ఫొటోపై అభిమానుల నుండి విశేషమైన స్పందన వచ్చింది, కామెంట్స్ సెక్షన్‌లో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నివేతా పేతురాజ్ అందం గుండెను పాగల్ చేస్తోంది అంటూ ఆమె హార్డ్ కోర్ ఫ్యాన్స్ కొంటెగా కామెంట్ చేస్తున్నారు. ఇక ఆమె సినిమా కెరీర్ విషయానికి వస్తే, తన కెరీర్ ప్రారంభాన్ని తమిళ చిత్రపరిశ్రమలో 2016లో విడుదలైన ఓరు నాల్ కోథు సినిమాతో స్టార్ట్ చేశారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986